ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

# దివ్యాంగుల పట్ల సమాజ నిరాదరణ సంబంధిత కథలు - పరిశీలన

**శివ్వాల వాగ్దేవి**

**పరిశోధక విద్యార్థి,తెలుగు శాఖ,ఆంధ్ర విశ్వకళాపరిషత్,విశాఖపట్నం.**

Received: 15/02/2026

Article Accepted: 15/03/2026

Published Online: 20/03/2026

DOI:10.53414/Sahithyatharangini.2026.3.1.204

**సారాంశం:**

ప్రస్తుత పరిశోధన పత్రం "దివ్యాంగుల పట్ల సమాజ నిరాదరణ సంబంధిత కథలు – పరిశీలన" అనే అంశంపై ఆధారపడి రూపొందించబడింది. సమాజంలో దివ్యాంగుల పట్ల ఉన్న అవగాహన లోపం, చిన్నచూపు, వివక్షాత్మక దృష్టికోణం వంటి అంశాలను తెలుగు కథా సాహిత్యంలోని ఎంపిక చేసిన కథల ఆధారంగా విశ్లేషించడం ఈ అధ్యయన ప్రధాన లక్ష్యం. ముఖ్యంగా రావులపాటి సీతారామరావు రచించిన "గుడ్డివాడు" మరియు సత్యవాడ సోదరీమణులు రచించిన "అమ్మమ్మ ఆశయం" కథల ద్వారా దివ్యాంగులు ఎదుర్కొనే సామాజిక అవమానం, ఉద్యోగ నిరాకరణ, ఆర్థిక అసహాయత, మరియు మానవతా లోపం వంటి సమస్యలు పరిశీలించబడ్డాయి. ఈ కథలు దివ్యాంగుల జీవన పోరాటాన్ని మాత్రమే కాకుండా, సమాజంలోని అమానవీయ ధోరణులను కూడా స్పష్టంగా ప్రతిబింబిస్తాయి. సమాజంలో మానవతా విలువలు బలపడితేనే దివ్యాంగుల పట్ల సమానత్వం సాధ్యమవుతుందని ఈ పరిశోధన పత్రం తేల్చిచెబుతుంది.

**ముఖ్య పదాలు:** దివ్యాంగులు, సమాజ నిరాదరణ, తెలుగు కథాసాహిత్యం, మానవతా విలువలు ,సామాజిక వివక్ష

## 1.పరిచయం:

సమాజం యొక్క పోకడ ఎప్పుడు కొంత చిత్రమైనది. తనకో సమస్య వస్తే దానికి సతమతమయ్యే మనిషి మరొకరికి కష్టం వస్తే స్పందించే విధానం వేరే విధంగా ఉంటుంది. ఈ సమాజం నిండా పలు విధాలైన వ్యక్తిత్వాలు, వ్యక్తులు ఒక్కోసారి గీతలో ఉండి,ఒక్కోసారి గీత

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

వెలుపలకు వచ్చి మాట్లాడగలరు. కానీ ఏదైనా గాని తమ సానుకూలతలనే దృష్టిలో ఉంచుకోవడంలో మాత్రం ముందుంటారు . నేను,నా అనే తత్వం ప్రబలిన లోకంలో మా,మన ఎక్కడో ఉనికిలో ఉన్నాయి,కానీ అన్ని చోట్ల లేవన్నది మాత్రం వాస్తవం. అందుకే సాహితీకారులు సమాజ తప్పుని నిలదీయడానికి వెనుకాడరు.ఆ సమాజ దృక్కోణాలకు బలవుతున్న బలహీనుల సమస్యలను చర్చకు పెట్టి యదార్థ వాదనలు చేస్తారు.అలాంటి చర్చంటూ వస్తే వికలాంగుల పట్ల సమాజ చూపు, ప్రవర్తనలు, భావజాలాలు ఎలా ఉంటాయన్నది తప్పక తెలుసుకోవాల్సిన విషయం. వికలాంగులు అంటే వారు నిరుపయోగం అన్నట్లు చూసేవారు ఉన్నారు. ఒకనాటి సంఘం సరేసరే నేటి ఆధునిక కాలంలోనూ అలాంటి భావాలే ప్రస్ఫుటం అవ్వడం సిగ్గుచేటు. మానవత్వం లేనప్పుడు వైకల్యంతో ఉన్న వారిని చిన్నచూపు చూడడంతో పాటు వారి అభివృద్ధిని కూడా ఒప్పుకొని విధంగా అవకాశాలు కాలరాస్తున్నారు. అలాంటి వారి పట్ల దివ్యాంగుల సమస్యలు అంతులేని అవుతూ వారి స్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అటువంటి సమస్యను తెలియజేసే ఒక కథలను నా పరిశోధన పత్రంలో విశ్లేషించాను.

**2.0. గుడ్డివాడు** : ఈ కథను రావులపాటి సీతారామరావు రాశారు ఇది వేముల ఎల్లయ్య శంకర్ సంపంగి సంపాదకత్వంలో వెలువడిన అవిటి కథలు సంకలనంలో ప్రచురితమైంది ఇది దివ్యాంగుల కథలకు సంబంధించిన కథా సంకలనం

**కథ సంగ్రహం** :

సారధి,శ్రీను స్నేహితులు.వీరి మిత్రబృందం అంతా కలిసి సారధి ఇంటివద్ద పుల్లల్ని కత్తులా చెక్కుకొని కత్తి యుద్ధాలు,ఆటలు ఆడేవారు. ఓ రోజు పుట్టినరోజు సందర్భంగా శ్రీను అమ్మానాన్నల్ని కూడా సారధి వాళ్ళు భోజనానికి పిలుస్తారు. ఆనాటి ఆటలో అనుకోకుండా సారధి చేతి పుల్ల శ్రీను కళ్ళల్లోకి గుచ్చుకుంటుంది. అందరూ సారధిని తిట్టడం, కొట్టడంతో ఆ కుర్రాడు బాధతో కృంగిపోతాడు. పోలీసులు, జైలు భయంతో సారధి ఇంటి నుండి పారిపోతాడు. చేసిన తప్పుకి పశ్చాత్తా పంగా కళ్ళల్లో జిల్లేడు పాలు పోసుకున్న సారధి గుడ్డి వాడు అయిపోతాడు.అతడు రైల్లో అడుక్కుతింటూ కడుపు నింపుకునేవాడు. అలా ఎన్నో ఏండ్లు గడిచిపోతాయి.ఓ రోజు అతను రైలు పెట్టెలో ఉన్నవారికి తన గతాన్ని చెప్తాడు.అదే పెట్టెలో ఉన్న శ్రీను అదంతా విని కన్నీరు తుడుచుకుంటూ శ్రీను కళ్ళు పోలేదు,

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

నేనే మీ శ్రీను అని అంటాడు. కానీ అప్పటికే ఆగి ఉన్న రైలు దిగిన సారథి జనాలు గుంపులో కలిసిపోతాడు.

**విశ్లేషణ :**

బిచ్చగాళ్ళుగా మారిన వికలాంగులకు ఈ సమాజం నుండి ఎదురయ్యే ఛీదరింపుల,వెక్కిరింతల సమస్యలను ఈ కథ కళ్ళ ముందుంచింది. అంగవైకల్యం అన్నది అందరి చేత చిన్న చూపు చూపబడుతుంది. వారు మనుషులే కాదన్నట్లు వారి శారీరక లోపాన్ని చూసి అంతరంగాన్ని చూడకపోవటం నీచతత్వాలు ఉన్నవారు ఏనాడో మర్చిపోయారు. అన్ని అవయవాలు ఉండడం తమ గొప్ప అన్నట్లు వక్రబుద్ధిని దివ్యాంగుల విషయంలో చూపుతూ వారికి సమస్యలను సృష్టిస్తున్నారు. అయినవారు లేక సమాజంలో ఏ కొంత మానవతో చిల్లర డబ్బుని అందిస్తే పొట్ట పోసుకుందాం అనే ఆశ అడియాసలు అవుతున్నాయి. ఎదుటి వ్యక్తిలోని వైకల్యం పరిహాసించదగింది కాదు.ఆదో ఆరోపణనో,అసహనానికో వేదిక కాకూడదు.అయినా చేయి జాస్తే లోకువైపోతారన్నట్లు చేయని ఆసరాగా అందివ్వడం మాని ఆ చేయిని విసిరి కొట్టడం అనేది చూస్తున్నాం. ఏ దారి లేక అడుక్కుతినైనా బతుకుదాం అనే దీనులపై కనికరాన్ని కాక కఠిన శిలల వంటి మాటలు విసురుతున్నారు.అలాంటివారు మన చుట్టూ ఉన్నారంటూ అన్న రచయిత మాట నిజం చేస్తూ రైల్లోని ఓ వ్యక్తి అంధభిక్షువుని అంటున్న మాటలు ఏ మాత్రం జాలి లేనివిగా ఉన్నాయి. పైగా సమాజంలో ఇలాంటి వారి వలన వికలాంగులు ఎటువంటి దృష్టితో చూపబడుతున్నారో అర్థమవుతుంది.

" ఛీ ఛీ - న్యూసెన్స్ ఈ అడుక్కునే వాళ్ళతోటి - స్పెషల్లీ ఈ గుడ్డి వాళ్లతో - అడుక్కున్నది కాక మన కాళ్ళే తొక్కి పోతారు" అంటూ జుగుప్సగా అహంకరించి చూశాడు.

కళ్ళులేని కబోధిని అర్థం చేసుకోకపోగా కనపడక కాళ్లు తొక్కిన వాడిని గుండె చితికేలా ఛిద్రం చేయడం ఈ వ్యక్తి మాటల్లో కానవస్తోంది.ఏమీ అనలేని అసహాయుడిని చూస్తే అందరి నోరులు లేస్తాయి. రద్దీగా ఉన్న రోడ్లమీద నడుస్తూ యాచించడం గుడ్డితనం ఉన్న వికలాంగులకు ఎంతో కష్టం.అదే రైల్లో ఒక అలవాటు ప్రకారం అది ఏదో తన ఇల్లే అన్నంత భద్రతను పొందే అంధయాచకులు ఉంటారు. వారు ఎదుటివారిని దోచుకోవడాని చేయి జాచారు.వారి జానెడు పొట్ట నింపుకోవడానికి ఆ వృత్తులోనికి రాబడతారు. ఇచ్చే రూపాయికి ఏదో వారి జీవితాంతం పోషిస్తున్నామని గర్వపు

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

మాటలు తగవు.యాచుకుని బాధించడమే కాక ఆయే వ్యక్తుల రాతి గుండెల్ని బహిర్గతం చేస్తాయి.జాలిని చూపలేని వాడు పెత్తనాన్ని చేయకూడదు. కానీ భిక్షకుడు అంటే అందులోనూ అంగవైకల్యం ఉన్నవాడంటే అందరికీ లోకువ. సాటి మనిషిపై కరుణాచోపలేక కఠినతనాన్ని కరకు మాటలతో చూపేవారు ఉంటారని పై మాటలను చూస్తేనే తెలుస్తుంది.అలాంటి వారి మాట తూలుడుతనం కళ్ళులేని హృదయం నుండి వస్తాయి.మానవసేవ మాధవసేవని మరిచి ఒక రూపాయిని చేయికి అందించక నోటికి పని చెప్పి లోకువ కడతారు. తరచు యాచక అంధులు,వికలాంగుల పట్ల ఇదే భావాన్ని చూసే సమాజం మనది.ఇలాంటివారు వికలాంగులకు అడుగడుగునా ఎదురవడం వారి జీవన ఉపాధిని దెబ్బ కొడుతుందనే కోణాన్ని ముందు ఉంచాలని గ్రహించగలం.

అంగవైకల్యం ఉన్న వారిని గమనిస్తే అందులో బ్రతుకు మరీ దుర్భరం.కళ్ళు కానక ఎవరో ఒకరి మీద అధికంగా ఆధారపడవలసి వస్తుంది.అయినవారు పట్టించుకోక రోడ్డెక్కిన దిక్కులేని అంధులకు ప్రమాదాలు ఎటువైపు నుండి వస్తాయో తెలియదు. దారి తెన్ను తెలియనప్పుడు ఎటు వెళ్తున్నామో కానని దైన్యాలు వారివి. ఇన్ని సమస్యలతో ఆదరణ ఆప్యాయతలకు నోచుకోని వారి బతుకుల్లో ఆకలి మంటలు ఆరనివి. పూట పూటకి అంత ముద్ద పెట్టేవారు లేనప్పుడు యాచించడం తప్ప మరేం చేయలేరు. ఒకవేళ ఏదేని పనులకు సిద్ధమైనా పనిచ్చి జీతం ఇచ్చే కరుణామయులు ఈ సమాజంలో కానరారు. ప్రతివాడు రూపాయికి పది రూపాయల శ్రమను పిండుకొనే తీరులో ఉన్నప్పుడు కళ్ళు లేని వారికి పని దొరకదు.ఇక ఏ పేదింట్లోనో పుడితే కంటికి శాస్త్ర చికిత్సలు గాని,చిన్నపాటి చదువు కానీ దక్కదు. ఆ నిరుపేద కుటుంబాలకు కళ్ళులేని వారికి చదువు చెప్పే సంస్థలు ఉంటాయన్న అవగాహన ఉండదు. ఇంకా దారుణం ఏంటంటే గుడ్డివాడు బిక్షాటన వాడికి తమకు సంపాదన తెచ్చిపెడుతుందనే దారుణ ఆలోచనతో కన్నవారే అంధులుగా తయారు చేస్తారన్న ఉదంతాలున్నాయి . దీని గురించి రైలులోని యువకుడు పలికిన "వీళ్లు పుట్టి గుడ్డువాళ్ళు కారట! వీళ్ళ తల్లులు భవిష్యత్తులో పిల్లల బ్రతుకుతెరువు కోసం కళ్లలో జిల్లేడు పాలు పిండి గుడ్డివాళ్ళలా చేస్తారట! అనే మాటల ద్వారా తెలియవస్తుంది. పేదరికమో అత్యాశో,అనాలోచనో,క్రూరత్వమో ఇలాంటి దుర్మార్గాలకు ఒడిగట్టడం దారుణం. అలాంటి అంధులకు తిరిగి కళ్ళు తెప్పించే శస్త్రచికిత్సలు పనిచేయవు.అన్నీ ఉన్నవారినే పోషించలేని వారు గుడ్డితనం

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

వచ్చాక మరెంత అశ్రద్ధ చేస్తారో ఊహించవచ్చు. చివరకు అంధుని భిక్షాటనలోని రూపాయలకు కక్కుర్తిపడటం, ఆశించడం అన్యాయం.కొందరు దుర్మార్గులు పిల్లల్ని ఎత్తుకుపోయి వికలాంగులుగా మార్చి బిక్షగాళ్లను చేసి వారి ద్వారా డబ్బును సంపాదించుకుంటున్నారు. ఇలాంటిది చాలాదన్నట్లు సమాజంలో మానవతలేక ఛీ ఛీ అంటూ చీదరించుకునే వాళ్ళు ఉన్నప్పుడు బాధలు చెప్పలేనివి . ఈ సమస్యలన్నింటినీ సమాజం ముందు ఉంచి వికలాంగులకు ఆసరాలు ఎంత అవసరమో చెప్పారని తెలుస్తుంది.

సమాజంలో ఒక అశక్తుని గురించి చిన్న చూపు చూడడం సంస్కారం లేని తనానికి నిదర్శన. కనీస మానవతులు లేకపోగా అందుల గురించి వారి భిక్షాటన గురించి హీనంగా చూడటం అలవాటుగా మారింది. అదో కాలక్షేపమైనట్లు రైల్లోని ప్రయాణికులైన యువకులు,వ్యక్తులు మాట్లాడుకోవడంలో నీచత్వం తప్ప జ్ఞానవంతం ఏమాత్రం కనిపించలేదు.ఒక అసహాయుడు చేయి జాచి అడుక్కోడానికి కూడా ఇబ్బంది పడుతాడు.మరీ దారిలేక జానెడు పొట్ట నింపుకోడానికి భిక్షాటనకు వస్తాడు. అతడు బాధపట్టని సమాజం అతన్ని మాటలు అని ఓ పైశాచిక ఆనందాన్ని పొందుతుంది. ఒక్క రూపాయి దానానికి వీళ్ళే పోషిస్తున్నట్లు వెక్కిరింతలు గురి చేయడం అమానుషం. వైకల్యం వల్ల పడుతున్న వేదన కన్నా ఇలాంటి వ్యక్తులు వద్ద అడుక్కోవాల్సి వస్తుందని క్షోభ వికలాంగులకు కలగక మానదు.అయిన ఒక రూపాయి రాకపోతుందా అని దీనంగా నిలబడి చీత్కారాలను పొందుతున్నారు.కుటుంబాలకు ప్రభుత్వా లకు సమాజానికి పట్టని అంగవికలురికి చేతనైనది చేయకుండా ఈసడించడం తగదు. వారికి తమ వల్ల అయ్యే సహాయాన్ని అందించడం ఒక బాధ్యత అనుకోవాలి. జాలిని విలువలను మేల్కొలిపితే కంటి ముందున్న వికలాంగులకు చిరుసాయం చేయడం పెద్ద విషయం కాదు. నలుగురు కలిసి వైకల్యాల గురించి చెప్పుకొని, నవ్వుకుంటూ వికలాంగులను అవమానించడం మంచిది కాదు. ఆ నలుగురు కలిసి ఆ వ్యక్తికి ఏం మేలు చేయాలోనని చర్చించుకుని చేస్తే,అది గొప్ప. అలాంటి సంస్కారాన్ని మేలుకొలుపుకోవాలని ఆకాంక్షిస్తూ వికలాంగుడైన సారధి ఎదుర్కొన్న సమస్యలను చెబుతూ ఆలోచించమనేందుకు యత్నించారు.

**2.1.అమ్మమ్మ ఆశయం :**

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

ఈ కథను సత్యవాడ సోదరీమణులు రాశారు.ఇది డాక్టర్ నాగరాజు అసిలేటి ప్రధాన సంపాదకత్వంలో వెలువడిన 'మేము సైతం' కథ సంకలనంలో ప్రచురితమైంది.

**కథా సంగ్రహం** :

దేవి,గోవిందరాజులుకు చంద్రం అనే అంధుడు పుడతాడు. ఆ బిడ్డని అనాధాశ్రమంలో వదిలేయాలన్న భర్త గొడవతో మరో దారి లేని దేవి చంద్రాన్ని తన తల్లయిన సరోజినికి అప్పగిస్తుంది.ఆమె వద్ద పెరిగి, మంచి చదువులు చదివిన అతడు ఉపాధ్యాయ ఉద్యోగానికి ముఖాముఖి హాజరవుతాడు. కానీ అక్కడ ఉన్న ముగ్గురు పెద్దలచే మాటలు పడి తిరస్కరించబడతాడు. మరో చోటుకు వెళ్ళగా అక్కడ ఆ ముగ్గురిలో ఒకడైన ప్రిన్సిపల్ సుందరమూర్తి ఉంటాడు. అతడు తిరిగి చంద్రాన్ని చూసి చీదరిస్తూ నిర్లక్ష్య ధోరణిలో మాట్లాడుతాడు. ప్రతి చోట ఇదే ఎదుర్కొంటున్న మనవడిని సరోజినీ ఓదారుస్తుంది. ఉన్న పొలాన్ని అమ్మి తన ఇంటిని ఓ అనాధాశ్రమంగా ఏర్పరిచి,చంద్రాన్ని ఉపాధ్యాయుడ్ని చేసి,ఆ సంస్థ ప్రారంభోత్సవానికి సుందరమూర్తి వంటి వారిని పిలుస్తుంది. ఆ వేదికపై ఆమె మాట్లాడిన మాటలు సుందరమూర్తి పశ్చాత్తాపం చెందుతాడు.అంతేకాకుండా తన వంతు భారీ విరాళాన్ని ఆ సంస్థకు అందజేస్తాడు.

**విశ్లేషణ :**

వికలాంగులకు సమాజంలో ఎదురవుతున్న సమస్యలను ఈ కథ అద్దం పడుతుంది. ముఖ్యంగా ఉద్యోగాల విషయంలో వీరిపై ఎటువంటి దృష్టి ఉందో చెప్పడంలో రచయితలు సఫలీకృతం అయ్యారు అనవచ్చు. వైకల్యం అనేది శరీరానికి కానీ వారి విజ్ఞానానికి వివేకానికి కాదు. అది ఒప్పుకోలేని వారు అంగవికరుని చిన్నచూపు చూస్తూ,వారెందుకు పనికిరారు అన్న భావనను పైకే చూపుతున్నారు. కాలం మారిన,ఎంతటి స్థాయిలను చేరిన విజ్ఞానులైన సంకుచిత స్వభావంతో నిర్లక్ష్యాలను చూపడం వలన వైకల్యం ఉన్న వారి ఆత్మాభిమానం, ఆత్మవిశ్వాసం దెబ్బతింటుంది. ఇది ఒక రకంగా వారు శక్తియుక్తులను అవమానించడం వంటిది. ఒకప్పటి అంగవికలురు ఆశ్రయానికి నోచుకోని దుర్భరంగా బతుకుతూ ఏదో ఒక అక్షరంముక్కతో జీవనాన్ని అ లా వెళ్ళబుచ్చేవారు.క్రమంగా వారి పట్ల కొన్ని అవకాశాలు ఏర్పాడటం కొన్ని ఆసరాలు లభించడం మొదలైంది.అలాగే తమలోని లోపలను అధిగమిస్తూ ముందుకు సాగే ఓర్పుని,నేర్పుని వీరు పొందగలుగుతున్నారు. అందుకే వీరు బతికే భారమన్న నిరక్షరాస్య స్థాయిల నుండి ఈనాడు

అక్షరాస్యతను సాధించి సాధారణ జనులకన్న ముందుంటున్నారు. కానీ వారికి సమాజం నుండి గుర్తింపు, జీవన సాఫల్యత లభించడం లేదు. అన్ని అర్హతలు పొంది,ఉద్యోగాలకు వెళ్తుంటే అక్కడ వారికి ఎలాంటి మాటల ఎదురవుతున్నాయో చంద్రం ఎదుర్కొంటున్న సంఘటనే సాక్ష్యంగా ఉంది. అతడిని ముఖాముఖి చేయడానికి కూర్చున్న ముగ్గురు విద్యాధికారుల మాటల్లోని ధోరణలు ఇలా ఉన్నాయి.

"మహా బాగా చెప్తున్నవే! ఆ మాత్రం ఆలోచన లేకుండా మేమీ కుర్చీలో కూర్చోలేదు. ఏ పది శాతమో లోపం ఉన్న వాళ్ళని ఎంకరేజ్ చేస్తాము.నీలో 100% గుడ్డివాడికి, రెండుకాళ్లు లేని వాడికి,చేతులు పనిచేయని వాడికి పదవులు కట్టబెట్టలేము" అంటూ ఆ ముగ్గురు ఒక్కసారి వ్యంగ్యంగా, నిర్లక్ష్యంగా నవ్వుతూ అన్నారు .

అంధుడైన చంద్రం ప్రతి ఆఫీసులోనూ,ప్రైవేట్ సంస్థల్లోనూ కూడా మాకు రిజర్వేషన్లు ఉన్నాయి అన్నందుకు ఎదురైన సమాధానమే ఈ మాటలు. అర్హత ఉన్నా,చట్టాలున్నా వికలాంగులకు పని ఇవ్వడానికి ఈ సమాజం ముందుకు రావడం లేదన్నది వాస్తవం.పైగా నువ్వు వైకల్యం ఉన్న వాడివి కనుక నువ్వు మాకు అవసరమే లేదంటూ మొహం మీద మాట్లాడడం మానవతే కాదు.బాధ్యతాయుతత్వం ఏమాత్రం లేదు. పైగా నువ్వు వైకల్యానికి 10% 100% అని లెక్కలుకట్టి,వాటిని బట్టి పట్టం కడతామంటే అదంతా మూర్ఖత్వం. వైకల్యంఅనేది అర్హతకు అడ్డే కాదన్నట్లు వికలాంగులు సాధించిన ప్రతిభను,నైపుణ్యాన్ని పట్టించుకోకుండా ఉద్యోగాలకు తిరస్కరించడం అన్యాయం.అతనెంతగా అందరితో పాటు సమానుడో తెలిపే సర్టిఫికెట్లు,విద్యాధికతలను పక్కనపెట్టి నువ్వు పనికిరావు అనడం వ్యక్తినేకాక రాజ్యాంగం వారికి ఇచ్చిన హక్కుల్ని కాలరాయడమేనని తెలుస్తుంది. కొంత వైకల్యం పర్లేదు. అధిక వైకల్యం అనర్హం అనే లెక్కలు నీచమైనవి. వాటిని చూపించి ఉద్యోగాలు ఇవ్వలేము. జీవనోపాధి పనులు కల్పించలేము అనడం ఒక ఉన్మాదం.అన్నీ ఉన్నవాడు సాధిస్తే అది గొప్ప కాదు. విధికి ఎదురీదాల్సిన పరిస్థితిలను అధిగమించి మేము సాధించగలం అని ఓ ముందడుగుకి దక్కాల్సిన విలువ,గౌరవం దక్కడం లేదన్న యధార్థ వాదననే కథాకర్త చేయడం గమనార్హం.అన్నీదాటి తనని తాను పోషించుకునేందుకు మెట్లు ఎక్కిన వాడిని గెంటేయడంలో చంద్రంవంటి వారి హక్కులను కూడా పట్టించుకోని సమాజ దృక్కోని స్పష్టమైనది.

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

ఆత్మవిశ్వాసం అనేది ప్రకటిస్తూ గమ్యానికి ప్రతి ఒక్కరు చేరాలని ఆశిస్తారు. కానీ ఆ నడక అవయవలోపాలు లేని వారికి వీలవుతుందనే వాదన అసత్యం. కళ్ళు లేనివాడైన,కాళ్లు లేని వారైనా, మరి ఏ వైకల్యం ఉన్నవారైనా చేరాలేరు అనేది వ్యర్థపు మాట.ఆధునిక కాలంలో వికలాంగులు కూడా విద్యతో,సాంకేతిక పరికరాల సహాయంతో దేన్నైనా వినియోగిస్తూ పని చేయగలమని నేర్పును చూపుతున్నారు. అయినా సమాజం మాత్రం 'గోల్డ్ మెడల్స్ సాధించినా,ఒకరి మీద ఆధారపడవలసినవి బ్రతుకులు, తడుముకుంటూ టాయిలెట్స్ కి వెళ్లి వచ్చేసరికి పుణ్యకాలం కాస్త గడిచిపోతుంది.ఇక స్టూడెంట్స్ ను ఏమి కంట్రోల్ చేస్తారు ' అంటూ చంద్రాన్ని నిలదీసినట్లే చులకన చేస్తుంది. వికలాంగుడు అంటే ఆధారపడేవాడు, ఏ పనిని స్వయంగా చేసుకోలేని వాడు,అతడి వలన సమయం వృధా, జీతం దండగ అనే తీర్పుని ఇచ్చేస్తుంది. వారు తీర్పులకు భిన్నంగా ఎంతో సాధించి ప్రత్యక్ష సాక్షిగా నిలిచిన ఉపయోగం లేనట్లు అసహ్యించుకుంటుంది. దీంతో పాటు 'మేము ఎందుకు పనికిరామట అమ్మమ్మ! మా బోటి వాళ్ళను చూస్తేనే ఎవరికైనా పక్కకి తప్పుకోవాలనిపిస్తుందట.మీరు ఎన్ని చదువులు చదివినా,ఏం సాధించినా చేయగలిగింది ఏముంది? అంటూ ఆక్షేపించారు' అనే చంద్రం కన్నీళ్లు ప్రతి వికలాంగుడ్ని దీనాన్ని రచయితలు భావింపజేశారు.

ఎంతో సాధించి, గుర్తింపు పొందలేని అవకాశాలు అందుకోలేని అర్హులు ఎందరో అంగవికలురులో ఉన్నారు. వారి కాళ్లపై వాళ్లు నిలబడే సాధికారతను సాధించినా,మోకాళ్ళ అడ్డంపెట్టే సమాజం అత్యంత దారుణమైంది. "డిజేబుల్డ్ వాళ్లని ఇప్పటికి ముగ్గురిని వెనక్కి పంపేసరికి నా తలప్రాణం తోక్కొచ్చింది"అనే సుందరమూర్తులకు సంఘంలో కొదవలేదు. అటువంటి భావజాలాలు మారాలి.లోపాలను సాకుగా చూపి వికలాంగులను ఉద్యోగాలకు దూరం చేసే సంకుచితాలకు స్వస్తి చెప్పాలి.వారికి భద్రతని జీవనోపాధిని చూపించాలన్న బాధ్యత సమాజానిదేనని తెలుసుకోవాలి.విశాల దృక్పథంతో వ్యవహరిస్తే శారీరక లోపాలుకాక వారి శక్తి సామర్థ్యాలు కానువస్తాయి. ఈ ఉద్దేశాన్ని సమాజం నెరవేర్చాలన్న యోచనలకు తావిచ్చేలా సమస్య చర్చిని రచయితలు సాగించారనవచ్చు.

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

**ఉపయుక్త గ్రంథసూచి:**

వేముల ఎలయ్య, సంపంగి శంకర్, సంపాదకులు. *అవిటి కథలు.*

నాగయ్య జి. *తెలుగు సాహిత సమీక్ష.*

నారాయణ రెడ్డి సి. *ఆధునికాంధ్ర కవిత్వము: సంప్రదాయములు ప్రయోగములు.*

అసిలేటి నాగరాజు, చిక్క హరీష్ కుమార్, సంపాదకులు. *మేము సైతం కథలు.*

రమాపతిరావు, అకిరాజు. *తొలి మలితరం తెలుగు కథలు.*

చాగంటి సోమయాజులు. *చాసో కథలు*